www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

బుధవారం 10, డిసెంబర్ 2025 పేజీలు:4

## ముగిసిన ప్రచారం..

- రాయపర్తిలో కాంగ్రెస్ అభ్యర్థికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రాజేందర్ రెడ్డి



పూర్తి కథనం మెయిన్‌లో..



# ప్రతి పల్లెలో కాంగ్రెస్ జెండా ఎగరాలి

- ఈ ఎన్నికల్లో ప్రతిపక్షాలకు చోటిస్తే మోసపోతాం
- టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డి

తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-డిసెంబర్ 9:

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోని గ్రామాల అభివృద్ధి సాధ్యమని, పంచాయతీ ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే ధ్యేయంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. పంచాయతి ఎన్నికల సందర్భంగా మంగళవారం మండలంలోని వెలికట్ట, ఫతేపురం, పోలేపల్లి, మడిపల్లి, సోమారం గ్రామాల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు సోమారపు పూలమ్మ, ఇట్టే ప్రభాకర్ రెడ్డి, పయ్యావుల కళావతి, వెన్నెం సోమిరెడ్డి, మిగతా 2లో..







# సోలిపూర్‌ను లూటీ చేశారు..

## ఎమ్మెల్యే మేఘారెడ్డి సహకారంతో అభివృద్ధి చేస్తా

## సోలీపూర్ సర్పంచ్ అభ్యర్థి తీనేటి సింధూజరెడ్డి

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-డిసెంబర్ 9:

సోలిపూర్ గ్రామ సర్పంచుగా తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కత్తెర గుర్తు సర్పంచ్ అభ్యర్థి తీనేటి సింధుజా రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం మొదటి విడత సర్పంచ్ ఎన్నికల ప్రచారం ముగింపు సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి సోలిపూర్ గ్రామంలో సింధుజా రెడ్డికి

మిగతా 2లో..





నేటి ఫోకస్ న్యూస్

# సోలిపూర్‌ను లూటీ చేశారు





(మొదటి పేజీ తరువాయి)

మద్దతుగా ప్రచా రం చేశారు. ఈ సందర్భంగా సింధు జారెడ్డి మాట్లాడుతూ.. తనను సర్పం చుగా గెలిపిస్తే గ్రామ ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటూ ఎమ్మె ల్యే మెగా రెడ్డి సహకారంతో గ్రామాభి వృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. సోలి పూర్ గ్రామాన్ని మండల కేంద్రంగా సాధించేందుకు ఇప్పటికే తమ ప్రయ త్నాలు ముమ్మరం చేశామని, ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చా రు. గత ప్రభుత్వ హయాంలో అధికారం ఒరగబెట్టిన ఓ నాయకుడు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట ఇసుక అమ్ముకొని భారీ ఎత్తున అవినీతికి పాల్పడి గ్రామనట్ట నడిబొడ్డున మూడు అంతస్తుల భవనాన్ని అవినీతి డబ్బులతో నిర్మిస్తున్నాడని వివరించారు. ప్రజాప్రతినిధులుగా ఎన్నికై హైదరాబాద్ లో నివాసం ఉండేవారు తమపై లేనిపోని దుష్ప్రచారం చేస్తున్నారని తాము గ్రామంలోనే ఉంటూ వ్యాపారం చేసుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటానని, తమ పిల్లలు హైదరాబాద్ లో చదువుతుండడం వల్ల వారిని చూసేందుకు కేవలం 15 రోజులకు ఒకసారి మాత్రమే ఒక్కరోజు చూసి వస్తానని అన్నారు. గ్రామస్తుల ఆశీర్వాదంతో తాను గెలవడం ఖాయమని తేల్చి చెప్పారు.





# ప్రతి పల్లెల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

(మొదటి పేజీ తరువాయి)

చింతకుంట్ల పారిజాతం ల గెలుపు కోసం ఆయా గ్రామ పంచాయతీలలో ఝాన్సీ రాజేందర్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు.ఆయా గ్రామాల్లో డప్పు చప్పుళ్ళు, కోలాటాలతో ఝాన్సీరెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని, గ్రామ అభివృద్ధి కోసం కట్టుబడి పని చేసేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని పేర్కొన్నారు. పార్టీకి వ్యతిరేకంగా కార్యక్రమాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. సంక్షేమ పథకాలు రావాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించే బాధ్యత మీపై ఉందని అభివృద్ధి చేసే బాధ్యత మాకు ఉంటుందన్నారు. ఈ సమావేశంలో టిపిసిసి మాజీ సభ్యులు ముత్తినేని సోమేశ్వరరావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, మహిళ మండల నాయకురాలు మాలోత్ సునీత రాజేందర్,వివిధ గ్రామాల ఇన్చార్జులు పెదగాని సోమయ్య, డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు, చాపల బాపురెడ్డి, మంగళపల్లి రామచంద్రయ్య, దేవేందర్ రెడ్డి, ముద్దసాని సురేష్, మహేష్ యాదవ్, లక్ష్మి, రాణి, సిరికొండ లక్ష్మి,గ్రామ నాయకులు చింతకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, మహబూబ్ రెడ్డి, దేవేందర్ రాజు, ఇంద్రారెడ్డి, నాగిరెడ్డి, ప్రవీణ్ గౌడ్, ప్రవీణ్ యాదవ్, వెంకన్న, ఆకుల రవి, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.







# నంది కంది గ్రామంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ప్రచారం



**నేటి ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ డిసెంబర్ 9**

కేసీఆర్ పాలనలో గ్రామ పంచాయతీలు దేశానికే ఆదర్శంగా నిలిచాయి కాంగ్రెస్ పాలనలో గ్రామ పంచాయతీలను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. బేగంపేట్, కొండాపూర్, గొల్లపల్లి, నందికంది గ్రామాలలో సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, చింత ప్రభాకర్ లు గ్రామాలలో పర్యటించి సర్పంచ్ అభ్యర్థులకు వచ్చిన గుర్తులను గుర్తు చేస్తూ గెలిపించాలని కోరారు. బేగంపేటలో జంగారి ఉమా - సాయి గౌడ్, కొండాపూర్ లో స్రవంతి - అమరేందర్ రెడ్డి ,గొల్లపల్లి నాగేష్, నందికంది కమలమ్మ లను %దీ=ూ% పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. నందికంది గ్రామంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కు పలికిన స్వాగతినికి సంతోషం వ్యక్తం చేస్తూ ఎన్నికల ప్రచారం ర్యాలీ లాగ లేదు... విజయోత్సవ ర్యాలీలగా ఉందన్నారు. చింత ప్రభాకర్ మాట్లాడుతూ. 2009 నుంచి నందికంది గ్రామ ప్రజలు నావెంటే ఉంటూ.నాకు పెద్ద మెజారిటీ ఇస్తున్న మీకు శిరస్సు వంచి నమస్కారాలు. అన్ని వర్గాల ప్రజలకు మాయమాటలు చెప్పిన రేవంత్ రెడ్డి సర్కార్ కు పంచాయతీ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలి.బిఆర్ఎస్ పార్టీ మద్దతు పలికిన సర్పంచ్ ,వార్డు మెంబర్ లను గెలిపించుకోవాలి.సర్పంచ్ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం కావాలి. నిత్యం అందుబాటులో ఉంటూ మీకు ఎలాంటి సమస్యల ఉన్న నేను ఉంటా అంటూ భరోసా కల్పించారు. గ్రామాల అభివృద్ధికి పూర్తి మద్దతు సహాయం ఉంటుంది. ఎవ్వరు.ఏ రకంగా రెచ్చగొట్టడానికి ప్రయత్నం చేసిన రెచ్చిపోకుండా సమన్వయంతో మన అభ్యర్థులను గెలిపించుకోవాలి. 11న విజయోత్సవ ర్యాలీలు జరుపుకుందాం.కార్యక్రమంలో %ూాచీ+ూా% మాజీ అధ్యక్షుడు మామిళ్ళ రాజేందర్, చింత సాయినాథ్, కుందెన రాజు, కొండాపూర్ మండల పార్టీ అధ్యక్షులు విటల్, రుక్మోదిన్ పాల్గొన్నారు.



## సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం పుల్కల్ మండల్ పుల్కల్ పట్టణ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నుండి బిజెపిలో చేరిక

**నేటి ఫోకస్ న్యూస్ : వామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ డిసెంబర్ 9**

అందోల్ నియోజకవర్గం పుల్కల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ శ్రవణ్ కుమార్ గారు తన అనుచరులతో బిజెపి పార్టీలో ఎమ్మెల్సీ అంజి రెడ్డి .సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజి రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి అధ్యక్షతన బిజెపి పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజి రెడ్డి , జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి అనంతరావు, కులకర్ణి , జిల్లా రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్ధి బీజేపీ తోనే సాధ్యం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్

**నేటి ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ డిసెంబర్ 9**

గ్రామాలు సంపూర్ణంగా అభివృద్ధి చెందాలంటే బీజేపీ తోనే సాధ్యమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్ పేర్కొన్నారు.సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా కనుకుంటా మంబాపూర్ గ్రామాల్లో %మీాజ% అంజిరెడ్డి బీజేపీ జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి తో కలిసి సర్పంచ్ అభ్యర్తులు యాదగిరి గోవర్ధన్ రెడ్డీ లకు మద్దతూ గా ప్రచారం నిర్వహించారు. ఈసందర్బంగా మాట్లాడుతూ గత పాలకులు దోచుకోవడం తప్పించి ఈ ప్రాంతాలకు చేసిన అభివృద్ధి ఏమి లేదని కనుకుంటా రోడ్డు ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. మంబాపూర్ గత పాలకులు అభివృద్ధి చెందారు తప్ప గ్రామం అభివృద్ధి చెందలేదని పేర్కొన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే నరేంద్రమోడీ నాయకత్వని సమర్ధించి బీజేపీ బలపరచిన అభ్యర్థి కీ ఓటేసి భారీ మెజార్టితో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో %మీాజ% అంజిరెడ్డి జిల్లా అధ్యక్షులు గోదావరి ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ ఉపాధక్షులు ప్రతాప్ రెడ్డీ సర్పంచ్ అభ్యర్థులు యాదగిరి గోవర్ధన్ రెడ్డీ మండల అధ్యక్షులు జగన్ రెడ్డి జిల్ల కార్యవర్గ సభ్యులు ఆగరెడ్డి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి



## వెంకటాపూర్ సర్పంచ్ అభ్యర్థి కౌవులే యాదగిరి

**నేటి ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ డిసెంబర్ 9**

నన్ను వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తే మన గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి కౌవులే యాదగిరి అన్నారు. నేను చిన్న కుటుంబం నుండి వచ్చిన వాడినని గత మూడు సంవత్సరాల నుండి నేను సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తానని మా గ్రామ ప్రజలకు చెప్తూ వస్తున్నానని, అదేవిధంగా కొంత మందికి నావంతు సహాయ సహకారాలను అందించానని, గ్రామ సమస్యలపైన ఫోకస్ పెడుతూ గ్రామంలో ఉన్న సమస్యలన్నిటిని తెలుసుకున్నానని, నాపై నమ్మకం ఉంచి గ్రామ ప్రజలు నాగుర్తు బ్యాలెట్ పేపర్లో 2వ నెంబర్ కలిగిన కత్తెర గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను భారీ మెజారిటీతో గెలిపించగలరని పత్రికాముఖంగా ప్రార్థిస్తున్నాను. నేను గెలిచిన వెంటనే బైపాస్ రోడ్ నుండి మన గ్రామం వరకు ఉన్నటువంటి కంకర రోడ్డును బాగుచేయిస్తానని, అదేవిధంగా గ్రామంలో ఉన్నటువంటి మహిళామూత్ర లందరికి నాదగ్గర ఉన్నటువంటి



ఆటోను ఎమర్జెన్సీ సమయంలో అంబులెన్స్ మాదిరిగా ఉపయోగిస్తానని మాట ఇస్తున్నాను. గ్రామంలో ఎటువంటి సమస్యనైనా నా దృష్టికి తీసుకువచ్చిన వెంటనే వాటిని పరిష్కరిస్తానని తెలియపరుస్తున్నాను. ఈసారి మన గ్రామంలో ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా మీ యొక్క ఓటును స్వేచ్ఛగా ఉపయోగించుకోవాలని కోరుచున్నాను. ముఖ్యంగా యువత తప్పుతోవలో నడవకుండా ఆలోచించి మంచి చేసే నాయకునికి మీ ఓటువేసి ఎన్నుకోవాలని వెంకటాపూర్ గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఇట్టి ప్రచార కార్యక్రమంలో తన ప్యానల్ సభ్యులు దుర్గంబోయిని పోచయ్య, దుర్గం బోయిని సుజాత, బోయిని పోచయ్య, కుదై గారి సలీంలను కూడా వార్డు సభ్యులుగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు, ఇట్టి కార్యక్రమంలో అంబదాస్,మహేష్, ఖదీర్, శేఖర్, శివకుమార్, రాజు, నరేష్, బి. యాదగిరి మరియు గ్రామ ప్రజలు మొదలగు వారు పాల్గొన్నారు.

## లైబ్రరీ ప్రారంభోత్సవంలోపాల్గొన్న MLC Dr. అంజిరెడ్డి, శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

### లైబ్రరీ ఒక పుస్తకాల గది మాత్రమే కాదు. అది ఒక విజ్ఞానం - MLC Dr. అంజిరెడ్డి

**నేటి ఒకాస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ డిసెంబర్ 9**



సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం పట్టణంలో జిల్లా పరిషత్ హై స్కూల్ యందు నూతనంగా లైబ్రరీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా %మీాజ% డాక్టర్ సి. అంజిరెడ్డి రెడ్డి. పటాన్చెరువు శాసనసభ సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. ప్రారంభోత్సవం చేశారు ఈ సందర్భంగా %మీాజ% అంజి రెడ్డి మాట్లాడుతూ ఈ రోజు మనం ప్రారంభించబోతున్న లైబ్రరీ కేవలం పుస్తకాలు ఉన్న గది మాత్రమే కాదుఅది జ్ఞానం, సృజనాత్మకత, అవకాశాల ప్రపంచానికి ద్వారం. ఒక విద్యాసంస్థకు లైబ్రరీ హృదయం అని అంటారు. ఎందుకంటే పుస్తకాలు మనలో ఆసక్తిని పెంపొందిస్తాయిబీ చదవడం మన ఆలోచనలను విస్తరించుతుందిబీ జ్ఞానం మన జీవితాలను మార్చగలదు. ఈ కొత్త లైబ్రరీ విద్యార్థులకు ప్రేరణ కలిగించేలా రూపకల్పన చేయబడింది. ఇక్కడ ఉన్న ప్రతి పుస్తకం ఒక కొత్త ప్రపంచానికి మార్గదర్శిని. చదువు కోసం, పరిశోధన కోసం, కథల కోసం, లేదా ప్రశాంతంగా కూర్చోని ఆలోచించడానికి అయినా ఈ లైబ్రరీ మీ అందరికీ కోసం ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పుష్ప నగేష్ యాదవ్ గారు, పరమేష్ గారు కుమార్ గారు మాజీ కార్పొరేటర్ తొండంజయ గారు బిజెపి నాయకులు కృష్ణమూర్తిగారు పద్మావతి గారు ఎంఈఓ పిపి రాథోడ్ పాల్గొనడం జరిగింది.



## ఎంకేపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి నగరి గారి దుర్గయ్య నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

**నేటి ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ డిసెంబర్ 9**

ఎంకేపల్లి గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని కత్తెర గుర్తు అభ్యర్థి నాగరి గారి దుర్గయ్య ఇంటింటి ప్రచారంలో ప్రజలను వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అందరు సహకరించి గెలిపిస్తే ఎల్లవేళలా అండగా ఉండి తన వంతు నిస్వార్థ సేవలు అందిస్తామన్నారు. ప్రజలు కత్తెర గుర్తు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను వేడుకున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామ పెద్దలు. పార్టీ శ్రేణులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెంకటాపురం బ్యాట్ గుర్తు అభ్యర్థి పట్లోళ్ల రాజశేఖర్ రెడ్డి ప్రజలు నన్ను గెలిపిస్తే 5సంవత్సరాలు సేవకునిగా పని చేస్తా

**నేటి ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ డిసెంబర్ 9**



సదాశివపేట మండలం వెంకటాపురం గ్రామం జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో గ్రామ సర్పంచ్ గా నన్ను గెలిపిస్తే ఐదు సంవత్సరాల పాటు ఒక సేవకునిగా పని చేస్తానని బ్యాటు గుర్తు అభ్యర్థి పట్లోళ్ల రాజశేఖర్ రెడ్డి ఇంటింటి ప్రచారంలో గెలిపించాలని ప్రజలను వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు నన్ను ఆదరించి గెలిపిస్తే అందరికీ అందుబాటులో ఉండి తన వంతు సేవలందిస్తానని. ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సహాయ సహకారాలతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు. పార్టీ శ్రేణులు. కార్యకర్తలు పాల్గొన్నారు

# ఆత్మకూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి సింగూరి అలివేణి సత్యం

## పనిచేసే నాయకులకు మద్దతునివ్వండి పాలకుడిగా కాదు సేవకుడిగా పరిపాలన చేస్తా

**నేటి ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ డిసెంబర్ 9**



ఆత్మకూర్ గ్రామహోూప్రజా సేవ కోసం ముందుంటాసింగూరి అలివేణి సత్యం సార్. అవకాశం ఇవ్వండి అందుబాటులో ఉంటానని ఆత్మకూర్ సర్పంచ్ అభ్యర్థిని సింగూరి అలివేణి సత్యం తెలిపారు. మంగళవారం ఆత్మకూరులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సత్యం మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులు గ్రామంలోని ప్రజలకు కల్లబొల్లి వాగ్దానాలతో, సర్పంచ్ స్థాయికి కానీలిచ్చి ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఉంగరం గుర్తుకు ఓటెయ్యండి, బాధ్యతాయుతమైన పాలన అందిస్తామనిహామీ ఇస్తున్నారు. విద్యావంతుడైన సింగూరి అలవేణి సత్యం వైపే గ్రామస్తులు మొగ్గు చూపడం %శ్రీ%విశేషం. ప్రజలంతా కలిసికట్టుగా ఆయన తరుపున ప్రచారం చేయడం మరో విశేషం. గ్రామంలో యువత, మహిళల అభివృద్ధికి ప్రత్యేక ప్రోత్సాహం కల్పిస్తానని ఆయన తెలిపారు. అర్హులైన ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించేలా కృషి చేస్తామని తెలిపారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ పునరుద్ధరణ చేసేందుకు ప్రయత్నం చేస్తామని ఆయన వివరించారు. గ్రామంలో ప్రతి గడప గడపకు ప్రచారం చేస్తూ ప్రజలతో మమేకమవుతూ ముందుకు వెళ్తున్నారు. ఎంతోమంది శిష్యులను తీర్చిదిద్ది ఉన్నత జీవితాలు ప్రసాదించిన సత్యం సార్ కే మా ఓటు అని ప్రజలు బహిరంగంగానే చెప్తున్నారు. ఎన్నికల్లో అవకాశం కల్పించండి ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు ఆత్మకూరు నాగేష్ , మోతి సింగ్ , రాజు ,సంగమేశ్వర్హాహా,ప్రవీణ్ , వెంకటేశం , నవీన్హా హా ,రామస్వామి , రాందాస్ , వినోద్హావిద్యాసాగర్ ,శ్రీనివాస్, భీమ్రావుహాప్రభు పాల్గొన్నారు.


# నా తండ్రి నా ఆదర్శం



### - సొంత నిధులతో నూతన గ్రామపంచాయతీ ఏర్పాటు

**నేటి ఫోకస్ న్యూస్ డిసెంబర్ 09 భీమదేవరపల్లి**

మండలంలోని వీరభద్ర నగర్ పంచాయతీ సర్పంచ్ బరిలో నిలిచిన కొర్ర గోపాల్ గ్రామాభివృద్ధినే తన ఏకైక అజెండాగా ప్రకటించారు. "ఊరు బాగు కోసం ముందువరుసలో నేను ఉంటాను. గ్రామపంచాయతీ నిర్మాణానికి నా సొంత ఖర్చుతో ఐదు గుంటల స్థలం కొనుగోలు చేసి అందిస్తాను. నా తండ్రి మంక్యా నాయక్ ఊరి కోసం చేసిన సేవలే నాకు స్ఫూర్తి. అదే మార్గంలో ముందుకు సాగుతూ ప్రధాన రోడ్లను బాగు చేయడం, తండాకు సబ్ స్టేషన్ ఏర్పాటు, వీరభద్ర తండా నుండి ముత్తారం తండా వరకు రోడ్డు నిర్మాణం, త్రాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారంఇవి అన్నీ నా ప్రాధాన్యతలు. అభివృద్ధి నినాదంతో పనిచేసే నాయకత్వం కావాలంటే ప్రజలు ఒక్కసారి నాకు అవకాశం ఇవ్వాలి" అని గోపాల్ పేర్కొన్నారు.




## తెలంగాణ టెన్త్ పరీక్షల షెడ్యూల్ విడుదల

### మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు పరీక్షలు

### ఒక్కో పరీక్షకు మూడురోజుల గ్యాప్

**హైదరాబాద్,డిసెంబర్9(నేటి ఫోకస్ న్యూస్):**

తెలంగాణలో పదో తరగతి పరీక్షల షెడ్యూల్‌ను రాష్ట్ర విద్యాశాఖ విడుదల చేసింది. 2026 మార్చి నెల 14వ తేదీ నుంచి ఏప్రిల్ 16వ తేదీ వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలంగాణ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ మంగళవారం అధికారికంగా ప్రకటించింది. పరీక్షల నిర్వహణకు సంబంధించి పూర్తి టైమ్‌టేబుల్‌ను విడుదల చేస్తూ, విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. వచ్చే ఏడాది మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు ఎస్ఎస్‌సీ బోర్డు షెడ్యూల్ విడుదల చేసింది. మార్చి 14న ఫస్ట్ లాంగ్వేజ్, 18న సెకెండ్ లాంగ్వేజ్, 23న ఇంగ్లీష్, 28న గణితం, ఏప్రిల్ 2న ఫిజిక్స్, ఏప్రిల్ 7న బయాలజీ, ఏప్రిల్ 13న సోషల్ స్టీడీస్ పరీక్షలు జరగనున్నాయి. ఏప్రిల్ 15న ఒకేషనల్ కోర్సు పేపర్–1 భాషా పీరీక్ష, ఏప్రిల్ 16న ఒకేషనల్ కోర్సు పేపర్–2 భాషా పరీక్ష జరగనుంది. ఈ షెడ్యూల్ ప్రకారం ప్రతి పరీక్షకు మధ్య మూడు రోజుల గ్యాప్‌ను కల్పించారు. దీని ద్వారా విద్యార్థులు ఒక పరీక్ష నుంచి మరో పరీక్షకు సమగ్రంగా సిద్ధమయ్యే అవకాశం ఉంటుందని బోర్డు పేర్కొంది. గతంలో ఒకటి లేదా రెండు రోజుల గ్యాప్‌తో పరీక్షలు నిర్వహించడం వల్ల విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, ఆ పరిస్థితిని దృష్టిలో ఉంచుకునే ఈసారి గ్యాప్‌ను పెంచామని అధికారులు వెల్లడించారు. మార్చి 14న మొదటి భాష పరీక్షతో ఎస్ఎస్‌సీ పరీక్షలు ప్రారంభమవుతాయి. ఆ తర్వాత రెండో భాష, మూడో భాష (ఆంగ్లం), గణితం, సైన్స్ (ఫిజికల్ సైన్స్, బయాలజికల్ సైన్స్), సామాజిక శాస్త్రం పరీక్షలు వంసగా నిర్వహిస్తారు. ఏప్రిల్ 13న చివరిగా సోషల్ స్టడీస్ పరీక్షతో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ముగియనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఎక్కువ భాగం పరీక్షలు జరుగుతాయని బోర్డు స్పష్టం చేసింది. సైన్స్ అంశాలకు సంబంధించిన పరీక్షలకు నిర్ణీత సమయం కొద్దిగా భిన్నంగా ఉంటుందని అధికారులు తెలియజేశారు. వృత్తి విద్య (వొకేషనల్) విద్యార్థులు, ఓపెన్ స్కూల్ విద్యార్థులకు కూడా ఇదే షెడ్యూల్ వర్తిస్తుందని పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని బోర్డు అధికారులు తెలిపారు.